

# నవభూమి

జిల్లా అనుబంధం

08 సెప్టెంబర్,2025 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్

# బీఈడీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ





**భద్రాచలం ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** బీఈడీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు సమయానుకూలంగా మెనూ ప్రకారం ప్రతిరోజు పౌష్టికరమైన ఆహారం అందించి వారి విద్యకు భంగం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బిఈడి కళాశాల విద్యార్థినీలకు తెలిపారు. ఆదివారం నాడు భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినిలకు తయారు చేస్తున్న వంటకాలను, చికెన్, కూరగాయలు వండిన ఆహారాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థినిలకు భోజనం అందిస్తున్నది లేనిది మరియు కళాశాలలో నెలకొన్న సమస్యల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థినీలకు వండిన



ఆహారం వేడిగా ఉన్నప్పుడే వడ్డించాలని, విద్యార్థినిలకు వండిన భోజనం సరిగా లేకపోవడంతో మరియు మెనూ ప్రకారం ఈరోజు తప్పనిసరిగా చికెన్ ఉండవలసి ఉండగా చికెన్ సరఫరా లేటుగ అవడంతో చికెన్ సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ను మందలించి, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న అన్ని ఇన్స్టిట్యూషన్లలో సమయానుకూలంగా నాణ్యతగా ఉండే చికెన్ సరఫరా చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్లు చికెన్ సరఫరా నాణ్యతగా ఉన్నది లేనిది ఏ టి డి ఓ మానిటరింగ్ చేయాలని, అలాగే వంట చేసే సిబ్బంది వంట



విషయంలో అశ్రద్ధ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చినందున వెంటనే సిబ్బందిని మార్చివేసి, కొత్తవారిని నియమించాలని ఏ టి డి ఓ కి సూచించారు. వర్షాకాలంలో డార్మెటరీ, డైనింగ్ హాల్ మరియు తరగతి గదులు, టాయిలెట్స్, బాత్రూమ్స్ ఉరుస్తున్నాయని విద్యార్థినిలు పిఓ దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంత తొందరగా మరమ్మతులు చేయించాలని ఏఈ ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశించారు. విద్యార్థినిలు మీ యొక్క విద్యకు భంగం కలగకుండా చదువుకోవాలని మీకు ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ టి డి వో అశోక్ కుమార్, టి ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి భారీగా త్వరలో

# కాంగ్రెస్‌లోకి వలసలు?

**కొత్తగూడెం సెప్టెంబర్ 7 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నుండి భారీ సంఖ్యలో నేతలు రెండు మూడు రోజుల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల సారధ్యంలో, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమైనట్టు విశ్వసనీయంగా తెలుస్తుంది. ఈ మేరకు ఆదివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లి లోని ఆయన నివాసంలో పాల్వంచకు చెందిన బీఆర్ఎస్ ప్రముఖ నేతలు మంత్రిని కలిశారు. ఈ



మేరకు ముహూర్తం ఖరారు అయినట్టు తెలుస్తుంది

## పామాయిల్ ఫ్యాక్టరీ బ్రేక్ డౌన్‌పై

# మంత్రి తుమ్మల ఆరా

- పామాయిల్ గెలలు టన్ను రూ.25 వేలు ఉండేలా ప్రోత్సహించాలని
  కేంద్ర వ్యవసాయ మంత్రి కోరానన్న మంత్రి తుమ్మల

5

**కొత్తగూడెం సెప్టెంబర్ 7 నవభూమి ప్రతినిధి:** అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ తరచుగా ఫ్యాక్టరీ బ్రేక్ డౌన్ పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా తీశారు.ఆదివారం మంత్రి ఫ్యాక్టరీ నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరుచు యంత్రాలు ఎందుకు మరమ్మత్తులకు గురవుతున్నాయి అని అధికారులను అడిగితెలుసుకున్నారు. పామాయిల్ రైతుల లుతీసుకొచ్చే గెలలు దిగుమతికి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు.బ్రేక్ డౌన్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల అన్నారు.తెలంగాణ వ్యాప్తంగా పది లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లోని 31 జిల్లాల్లో ఇరవై లక్షల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు కు అనుకూలమైన వాతావరణం ఉందని తెలిపారు.ఒక్కో ఉమ్మడి జిల్లాకు లక్ష ఎకరాలు చొప్పున పది లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు టార్గెట్ పెట్టుకున్నట్టు తుమ్మల తెలిపారు.



# పెదవాగు పనులను పూర్తి చేయండి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కొత్తగూడెం సెప్టెంబర్ 7 నవభూమి ప్రతినిధి:** వచ్చే ఖరీప్ పంట సీజన్ నాటికి పెదవాగు ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటి పారుదల శాఖా అధికారలను ఆదేశించారు. అశ్వారావుపేట డివిజన్ -2 నీటిపారులదల శాఖ ఈఈ గా బాధ్యతలు చేపట్టిన బి.కృష్ణ తుమ్మలను ఆయన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మరమ్మతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితులలో ఖరీప్ సీజన్ నాటికి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం పూర్త యిన అనంతరం చెరువుల మరమ్మతులను పూర్తి చేయాలని పెద్ద చెరువులపై నిత్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. డివిజన్ పరిదిలో చెరువుల నీటి లభ్యత,ప్రస్తుత చెరువుల పరిస్థితిపై ఆరా తీసారు ఆశ్వారావుపేటలోని దొంతికుంట చెరువు ప్రక్షాళన చేసి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. పట్టణంలో వేస్ట్ వాటర్ను చెరువులోకి కలువకుండా బయటకు పోయే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.వేంసూరు మండలం కుంచపర్తి చెందిన పలువురు రైతులు తుమ్మలను కలిసి గ్రామరాసి క్రింద 120 ఎకరాలకు పైగా భూమి ఆక్రమణలో ఉందని దానిని ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని



కోరారు. దీనిపై స్పందించిన మంత్రి ఖమ్మం జాయింట్ కలెక్టర్ తో ఫోన్ మాట్లాడి భూసమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. దమ్మపేట మార్కెట్ కమిటి చైర్పర్స న్ వాసం రాణి మంత్రి తుమ్మలను కలిసి దమ్మపేట వ్యవసాయమార్కెట్ కమిటి మర్మతులకు, ములకలపల్లిలో మార్కెట్ యార్డుకు సిసి రోడ్ నిర్మాణానానికి వ్యవసాయ మార్కెటింగ్ ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు. పాల్వంచ చెందిన పలువురు నాయుకులు తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసి వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు తుమ్మలను కలిసి వినతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి రాంచంద్ర ప్రసాదు. దొడ్డా ప్రసాదు. కొయ్యల అచ్యుతరావు, పైడి వెంకటేశ్వరరావు, కాసాని నాగప్రసాదు, ఎర్రా వసంతరావు, మన్నెం అప్పారావు తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థులతో మంత్రి తుమ్మల

**కొత్తగూడెం సెప్టెంబర్ 7 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు కలిశారు. అశ్వరావుపేట సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కళాశాల విద్యార్థులతో ఆదివారం ముచ్చటించారు.చివరి సంవత్సరం విద్యార్థులు వ్యవసాయంలో అవలంబిస్తున్న విధి విధానాలు, రసాయన ఎరువుల వాడకం తగ్గించి



అధిక దిగుబడి సాధించే మెలకువలతో పాటు పలు విషయాలపై మంత్రి తుమ్మలతో విద్యార్థులు ముచ్చటించారు

## ఇసుక ట్రాక్టర్ పల్టీ డ్రైవర్ మృతి



**గుండాల సెప్టెంబర్ 7 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో సీనియర్ డ్రైవర్ పాషా ట్రాక్టర్ యాజమాని దగ్గర దినసరి కూలి డ్రైవర్ గా పని చేస్తూ స్థానిక కిన్నెరసాని నుండి ఇసుక తోలకాలు చేపడుతున్నాడు. కిన్నెరసాని నుండి గుండాల కు ఇసుక లోడ్ తో వస్తున్న క్రమంలో ఆకస్మికంగా లోయలోకి దూసుకువెళ్ళింది. ట్రాక్టర్ పల్టీ కొట్టింది. డ్రైవర్ పాషా అక్కడక్కడే మృతి చెందారు. గుండాల పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ముగ్గురు కుమారులు ఉన్నారు. వారి కుటుంబంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి

## మల్లికార్జున స్వామి ఆలయంలో చండీ హెూమం





**అన్నపురెడ్డిపల్లి సెప్టెంబర్ 7 నవభూమి:** శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో మాసపౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో విశేషంగా చండీ హెూమం నిర్వహించబడింది. హెూమంలో సుదూర ప్రాంత భక్తులు పాల్గొని చండీ హెూమ కార్యక్రమాన్ని వైభవంగా ఆలయంలో నిర్వహించారు. ఈ హెూమంలో ఆలయ చైర్మన్ మల్యాల నరసింహారావు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రాజాపురం గ్రామస్తులు రమేష్ కుటుంబీకులు సత్తుపల్లి పట్టణ వాస్తవ్యులు ఎర్రగుంట గ్రామస్తులు హెూమల్లో పాల్గొని అమ్మవారి హెూమాన్ని శాస్త్రోత్తంగా ఆలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ పివి రమణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం, ఈఈగా సిహెచ్ సత్యానందం



**భద్రాచలం ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగములో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ గా సిహెచ్ సత్యానందం బాధ్యతలు స్వీకరించారు. గత మే నెలలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ గా చంద్రశేఖర్ ఉద్యోగ విరమణ చేసినందున పూర్తి అదనపు బాధ్యతలు ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ గా డిఈ హరీష్ విధులు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నల్గొండ ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో డీఈ గా పనిచేస్తున్న ఆయనను పదోన్నతిపై భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగంనకు బదిలీ చేసినందున డిఈ హరీష్ నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## వినాయక నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్, హెచ్.బీ.కాలనీ, మల్లాపూర్ డివిజన్ల పరిధిలో యువ శక్తి యూత్ క్లబ్ ఓల్డ్ మల్లాపూర్, వెంకటేశ్వర కాలనీ లక్ష్మీ నర్సింహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో పార్టీని నిర్మించడమే

# టీవీఆర్ చంద్రంకు మనమిచ్చే ఘన నివాళి

### ■ సిపిఎం ఆధ్వర్యంలో టివిఆర్ చంద్రం 19వ వర్ధంతి సభ




**భద్రాచలం ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారా క్షేత్ర స్థాయిలో పార్టీని నిర్మించడమే కామ్రేడ్ టివిఆర్ చంద్రం కు మనమిచ్చే ఘన నివాళి అని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పిలుపునిచ్చారు. అమర జీవి టివిఆర్ చంద్రం 19వ వర్ధంతి సందర్భంగా టివిఆర్ చంద్రం స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి ఎగరవేయగా, చంద్రం చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యులు బందారు శరత్ బాబు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో నాయకులు మాట్లాడుతూ భద్రాచలం ఉమ్మడి డివిజన్ మార్క్సిస్టు పార్టీ నిర్మాణంలో టివిఆర్ చంద్రం క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. కూనవరం కేంద్రంగా మొట్టమొదటి సిపిఎం శాఖ ఏర్పాటు చేసి ఆ శాఖకు కార్యదర్శిగా టి వి ఆర్ చంద్రం వ్యవహరించారని గుర్తు చేశారు. నాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించిన సమయంలో టి వి ఆర్ చంద్రం రహస్య జీవితం గడుపుతూ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత స్థాయిలో ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని గుర్తు చేశారు. భద్రాచలం ఏజెన్సీలో ఎర్ర జెండాకు వన్నెతెచ్చిన నేత టివిఆర్ చంద్రం అని అన్నారు. గిరిజన, గిరిజనేతర పేదల సమస్యలపై,వ్యవసాయ కార్మికులు, రైతాంగం,సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారని అన్నారు. కామ్రేడ్ టీవీ ఆర్ చంద్రం స్ఫూర్తితో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారా పార్టీని బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, సంద్ర భూపేంద్ర, పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్, ఎంవీఎస్ నారాయణ, మురళీకృష్ణ, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన

# జియావుద్దీన్ మరణం గ్రామ ప్రజలకు తీరని లోటు

### ■ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 07-** గ్రామ అభివృద్ధి తో పాటు మండల అభివృద్ధికి తన జీవితాంతం ఎంతో కృషి చేసిన వ్యక్తి జియావుద్దీన్ ఈరోజు అకాల మరణం చందడం బాధాకరమైన విషయమని జియావుద్దీన్ మరణం పేద ప్రజలకు తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి అన్నారు ఆదివారం ఖమ్మం నగరంలోని ముస్తాపనగర్లో జియావుద్దీన్ నివాసంలో ఆయన మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు శనివారం రాత్రి గుండెపోటుతో మరణించిన ఉపాధ్యాయ ఉద్యమ నేత జియావుద్దీన్ మరణం విశేష ప్రజానీకానికి తీరని లోటు అన్నారు. ఉపాధ్యాయ వృత్తి చేస్తూనే సామాజిక సమస్యలపై ఆయన నిరంతరం పోరాడేవారని పదవి విరమణ చేసిన తరువాత మండల కార్యదర్శిగా పనిచేసిన సమయంలో మండలంలో నెలకొన్న సమస్యలపై నిరంతరం అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు చేసిన పోరాటయోధుడని ఆయన సేవలను గుర్తు చేశారు సుబ్లేడ్ గ్రామ



అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరవలేవని ఆయన మరణం గ్రామ ప్రజలతో పాటు గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజానీకానికి తీరని లోటు అన్నారు జియావుద్దీన్ కు నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాపని విరేష్ .సుమన్ రెడ్డి రవి కాంత్ రెడ్డి మెట్టు అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు

# ఆర్కె పురం హెచ్ఎం రత్నకిరణ్‌కు బెస్ట్ అవార్డు

**కామేపల్లి, నవభూమి,సెప్టెంబర్ 7 :** కామేపల్లి మండలం రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఎం.రత్న కిరణ్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు.జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమం లో రత్న కిరణ్ కు జిల్లా కలెక్టర్,జిల్లా అదనపు కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీజ ఉత్తమ పురస్కారం ను అందజేశారు .శాలువా కప్పి సత్కరించి సేవలను ప్రశం సించారు. హెచ్ఎం రత్న కిరణ్ బాధ్యతా యుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ సమగ్ర విద్యాభివృద్ధికి,సామాజిక అభ్యున్నతికి పాటుపడ్డారు. పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలిపారు.హెచ్ఎం వృత్తికే వన్నె తెచ్చి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.విద్యార్థులలో క్రమశిక్షణ, సబ్జెక్టుల వారీగా సామర్థ్యాల పెంపుదల, విద్యార్థుల నమోదు, ప్రగతి సాధన తదితర అంశాలలో రత్న కిరణ్ విశేష కృషి చేశారు.ఆమె చేసిన కృషికి



గుర్తింపుగా జిల్లా స్థాయిలో రెండవసారి బెస్ట్ అవార్డును అందుకోవడం జరిగింది.కాగా హెచ్ఎం రత్న కిరణ్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవడం పట్ల ఎంఈఓ జి.వెంకటేష్, సహెూపాధ్యాయు రాలు సుశీల,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు,మండల పరిధిలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.హెచ్ఎం రత్న కిరణ్ సేవలను ప్రశంసించారు.

# జాస్తిపల్లి బీసీ కాలనీలో హ్యాండ్ బోరు ప్రారంభించిన కొత్తగట్టు ఎలీషా శ్రీనివాస్



**కామేపల్లి, నవభూమి,సెప్టెంబర్ 7 :** కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామం లోని బి సి కాలనీ లో యునైట్ వన్ సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి హ్యాండ్ బోరును ఆదివారం ప్రారంభించారు.కాలనీవాసు లకు తాగునీటి సౌకర్యార్థం హ్యాండ్ బోర్ వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ కె.ఎలీషా శ్రీనివాస్,రూతు,యునైట్ వన్ సేవ సొసైటీ ప్రెసిడెంట్ కె.నీల్ కుమార్,సెక్రటరీ కె.నిరంజన్, గ్రామ పెద్ద లు దేవండ్ల రామకృష్ణ,ఆనందరావు, నాగయ్య,గుండ్ల రమేష్,రాంబాబు, ఖమ్మం కు చెందిన సందీప్,రఘు,కాలనీ వాసులు పాల్గొన్నారు.కాగా హ్యాండ్ బోరు ఏర్పాటు చేసి తాగునీటి సదుపాయం మెరుగు పరిచి నందుకు యునైట్ వన్ సేవ సొసైటీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రహణం సందర్భంగా వెంకటేశ్వరుని ఆలయం మూసివేత



**ఎర్రుపాలెం, నవభూమి ,సెప్టెంబర్ 7:** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం చంద్రగ్రహణం కారణంగా అర్చకులు మూసివేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఆదివారం రాత్రి 9.56 నిమిషాల నుంచి1.36 నిమిషాల వరకు ఈ చంద్రగ్రహణం ఉంటుందని సోమవారం తెల్లవారు జామున ఆలయాన్ని మహా సంప్రోక్షణ, శుద్ధి అనంతరంఆలయ ప్రధాన ద్వారాలు తెరుస్తామని,ఉదయం10గంటలకు భక్తులకు శ్రీవారిదర్శనం కల్పిస్తామని తెలిపారు.చంద్రగ్రహ ప్రభావం వలన అందరూ తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు,కృష్ణ ప్రసాద్,వేదపండితులు విజయ కృష్ణ, సాయి అభిలాష్ శర్మ,శ్రీనివాస్ తదితర సిబ్బంది ఉన్నారు.

# యూరియా పంపిణిని తనిఖీ చేసిన తహసీల్దార్

**కారేపల్లి, నవభూమి , సెప్టెంబర్7:** కారేపల్లి సోసైటీలో రైతులకు కూపన్లపై యూరియా పంపిణిని ఆదివారం సింగరేణి తహసీల్దార్ అనంతుల రమేష్, ఎస్సై బ్కెరు గోపీ లు తనిఖీ చేశారు. సోసైటీ గోడౌన్‌లో ఎరువులను, స్టాక్ రికార్డులను వారు పరిశీలించారు. కూపన్ల వారిగా రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను పంపిణి చేయాలని సోసైటీ కార్యదర్శి బల్లు హనుమంతరావుకు సూచించారు. యూరియా కొరత ఉందని రైతులు అపోహ పడవద్దన్నారు. ప్రతి రోజు సోసైటీ ద్వారా యూరియా పంపిణి జరుగుతుందని వారు తెలిపారు. యూరియా పంపిణిలో రైతులు సోసైటీ సిబ్బందికి, వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. వీరి వెంట సోసైటీ డ్కెరక్టర్ దేగల ఉపేందర్ తదితరులు ఉన్నారు.



# గణేశ నిమజ్జనం

**తిరుమలయపాలెం నవభూమి సెప్టెంబర్ 07-** వక్రతుండ మహా కాయ కోటి సూర్య సమప్రభ! నిర్విఘ్నం కురుమే దేవ సర్వ కార్యేషు సర్వదా!!
దీనికి అర్థం ఏమిటంటే,
వక్రము అంటే వంకర ఐనది అని.వంకర తొండము కలిగినవాడు,సంస్కృతం లో వక్రము అన్న దానికి విఘ్నము అని కూడా వస్తుంది.విఘ్నాలు కలిగించే వాడు. అని అర్థం. ఏ పని కైనా ఆటంకం కలిగించడం.
ఇలాంటి విఘ్నమే సృష్టి చేసే బ్రహ్మ గారికి కలిగింది.
శివుడు బ్రహ్మను సృష్టించి ఈ భూమి పై నువ్వు సృష్టి చేయమని పంపించాడు.
బ్రహ్మ సృష్టి చేయాలని ఎంత ప్రయత్నించి నా చేయలేక పోతున్నాడు. అంతా శూన్యం గా , ఉండి ఏమి చేద్దామన్నా ముందుకు వెళ్ళటంలేదు. ఎలాచేయాలో తెలియకచుట్టూ చూస్తూ ఉంటే, అప్పుడు ఓంకారము కనిపించింది.
అది ఒంపుతిరిగి ఉండి, తేజస్సుతో ,పెద్ద ఆకారంతో
కోటి సూర్యుల కాంతి తో ఒంపు తిరిగి ఒక ఆకారం కనిపించింది.ఆయనే విఘ్నేశ్వరుడు. అప్పుడు బ్రహ్మ ఈ శ్లోకంతో స్తుతించి,ఏ ఆటంకాలు లేకుండా సృష్టి చేశాడని పురాణాలు చెప్తున్నాయి. అంటే సృష్టికి పూర్వమే గణపతి ఉన్నాడని అర్థమవుతుంది.ప్రతి యుగం లోనూ ఆయన వున్నాడు. ఆయనే అన్నిటికీ మూలా ధారమై, అన్ని విద్యలకూ,జ్ఞాన, విజ్ఞానములకు గణాలకు(కణాలకు) అధిపతిగా,జగత్తును నడిపిస్తున్నాడు. ఇలావివిధ రూపాలలో, 56,36,9 మంది గణపతులు వున్నారు. ఒకానొకప్పుడు,పార్వతి నలుగు పిండితో అభ్యంగన స్నానమాచరించగా, తన శరీరం పై రాసుకున్న నలుగు పిండితో చిన్ని బాలుణ్ణి తయారు చేసి, బ్రహ్మ గారి ద్వారా ప్రాణం పోయించి ద్వారం వద్ద కాపలాగా ఉంచింది. ఇది శివునికి తెలియక, గుమ్మంలో అడ్డగించిన బాలుడితో విసిగి శిరస్సు ఖండించి లోపలికి వెళ్తాడు. ఆతరువాత గజాసురుని వరం వల్ల ఏనుగు తలను తెచ్చి,అతికించి ప్రాణం పోస్తారు. అప్పటినుండి,గుజ్జు రూపం లో,ఏనుగు ముఖంతో ,గణాలకు అధిపతి అయి ముల్లోకాలలో పూజలందుకుంటున్నాడు. ఈ కథ అంతా మనకు తెలిసినదే. పూర్వం రోజుల్లో అయితే, ప్రతి ఇంట్లో కూడా మట్టితో తయారు చేసిన చిన్న గణపతి ప్రతిమను పెట్టుకొని పూజించేవారు.మన ఇళ్ల చుట్టు పక్కల ఉన్న మొక్కల,వృక్షాల ఆకులను కోసుకొచ్చి ,21 రకాలు లెక్క చూసుకొని మరీ పూజచేసుకొని,నీటిలో నిమజ్జనం చేసేవారు. అసలు ఇది పిల్లలకు,పెద్దలకూ కూడా కావాల్సిన తొలి పండుగ. చిన్నప్పుడు పిల్లలందరూ తెల్లవారుతూనే నిద్రలేచి, పత్రికీ, పూలకీ, వినాయకుళ్ళని తేవడానికి బయలు దేరే వాళ్ళు. ముఖ్యంగా స్కూల్ పిల్లలు అందరూ కలిసి అన్నీ సేకరించి, వాళ్లకు చదువు బాగా రావాలని, విద్యల కెల్ల నొజ్జ యై వుండే డి పార్వతీ తనయా ఓఈ గణాధిపా నీకు మ్రొక్కెదన్!అంటూ పద్యాలు పాడి,పుస్తకాలు పెట్టుకొని, 9 కానీ5, కానీ,మూడు రోజుల పాటు ,పూజ చేసేవాళ్ళు,పెద్దవాళ్ళు వాళ్ళకి సహకరించే వాళ్ళు. భూమికి మూలం మట్టి కాబట్టి,ఆ మట్టిలో పుట్టి, పెరిగిన మొక్కలు కొన్ని ఓషధుల తత్వం కలిగి ఉంటాయి కాబట్టి, ఆయా చెట్ల ఆకులను తెచ్చి వినాయకుని కి సమర్పిస్తారు.ప్రతి మానవునికి ఆరు చక్రాలు( షట్చక్రాలు)మన శరీరంలో ఉంటాయి. మొదటిది కిందినుండి పైకి ఒక గీత గీసినట్లు గా అన్ని చక్రాలను కలుపుతూ పై దాకా ఈ చక్రాలు ఉంటాయి. గణపతి మూలాధారం లో భూతత్వం తో ఉంటాడు. అందుకని మట్టి వినాయకుని పూజించాలి అంటారు. ఆ రోజుల్లో ఊళ్ళల్లో సెలయేర్లు,చెరువులు ఉండేవి.అక్కడికి తీసుకెళ్లి కలిపి వచ్చేవారు. అదేమట్టిని తెచ్చి పూజించి, నీటిలో కలిపిన తరువాత అదే మట్టిలో (భూమిలో) కలిసి పోతుంది. అలాగే ఓషధ తత్వం కలిగిన పూజ చేసిన పత్రి ని కూడా ,అదే నీటిలో వెయ్యాలి. లేదా ఎవరూ తొక్కని చోట వెయ్యాలి. పూజ చేసిన తరువాత ఆప్రతిమనుఇంట్లో ఉంచరాదని చిన్నప్పుడు మా పెద్ద వాళ్ళు చెప్పేవారు.ఎందుకు అని అంటే, ఆయన కి రోజూ నైవేద్యాలు పెట్టాలి,చాలా ఎక్కువతింటాడని, చూడ్డానికి చిన్నవాడుగా వున్నా ఆయన పొట్ట పెద్దది. ఎన్ని పెట్టినా తింటూ ఉంటాడు. మనం భరించలేము. ఖర్చులు బోలెడు అవుతాయని,అందుకే పూజ కాగానే నీళ్ళల్లో కలపాలని చెప్పేవారు. వాళ్లకు అంతవరకూ తెలిస్తే చాలు.ఇంకా పెద్ద మాటలు అర్థం చేసుకోలేరని,పెద్దయ్యాక వాళ్లే తెలుసుకుంటారు అని పిల్లలకు అలా చెప్పేవారు. ఈ భూమి పైన జన్మించిన మనము ,కొంత కాలం. తరువాత మళ్ళీ ఆ భూమి లోనే కలిసి పోవాలి అనే ఒక సందేశం ఇచ్చినట్లుగా,
మనమెక్కడనుండి వచ్చామో, మళ్లీ అక్కడికే వెళ్ళాలి అనేది తెలిపే విధం గా తెలుస్తుంది. అందుకే నేమో ఎన్ని రోజులు పెట్టి పూజించి నా ఏదో ఒకరోజు ఈ నిమజ్జనం చేస్తారు. ఇంకా శాస్త్రీయంగా ఎన్నో రహస్యాలు దాగి ఉన్నాయి. కాలం ముందుకెళ్లు తున్నా కొద్దీ చాలా మార్పులు వచ్చాయి. ఈ మధ్య కాలంలో కొందరు వెర్రి పోకడలకు పోయి, పండుగల అంతరార్థం తెలియక, తెలుసుకోక అడ్డగోలుగా చేస్తున్నారు. చాలా స్వార్థ బుద్ధితో ఎవరికి వారు కలిసి కట్టు లేక ఇష్ట మొచ్చినరీతిలో వీధికి మూడు పందిళ్లు వేయడం, డబ్బులు వసూళ్లు చేయడం , అనదానాలు చేయడం వంటివి యాంత్రికం గా చేస్తున్నారు. ఒకరు రెండు అడుగుల విగ్రహం పెడితే, మీకన్నా మెమెక్కువ అంటూ ఎంత ఖర్చు



అయినాసరే అంతకు రెండింతలుపెట్టి చూపించు కోవడం పరిపాటి ఐ పోయింది. క్రేజ్ పెరిగి భక్తి భావం తగ్గి పోయింది. ఇంకా కొందరు అయితే వాళ్ళ వాళ్ళ అభిమానుల(ఎవరైనాకావచ్చు) రూపాలతో గణపతులను పెట్టుకొంటున్నారు. అలా చేయ కూడదు. భగవంతుణ్ణి మానవుల తో పోల్చటమేమిటి? శాస్త్రం చెప్పింది చేయరు. ఈ పిచ్చి పరాకాష్టకు పోయి ,ఏది దొరికితే దానితో విగ్రహాలను అందం గా అలంకరించి ఆనందించడం విడ్డూరం! ఇవి చాలవన్నట్లు పెద్ద సౌండ్ల తో మైక్ లు 10 రోజులూ జనాలకి ప్రశాంత లేకుండా చేయడం.ఇంట్లో ఉన్న వాళ్లకు ఒకళ్ళ మాట ఒకళ్లకు అర్థం కాక తలనొప్పులు.ఇరిటేషన్లు.మొదటి రోజు తప్పించి, మూడో రోజునుండి ఇంకా వారం రోజులు భరించాలిరా బాబూ అని తల పట్టుకోవడం తప్ప ఏమీ చేయలేరు. ఇక ఇన్ని రోజులూ భరించింది ఒక ఎత్తైతే,ఆఖరి రోజువుంటుందీ! %ణజీ% సౌండ్ల తో డప్పుల శబ్దాలతో ,మైకం వచ్చిన వాళ్ళలా వూగుతూ అడ్డమైన పాటలు డ్యాన్సులతో గగ్గోలుగా ఆడా, మగా తేడా తెలియకుండా రోడ్లన్నీ తిరుగుతూ వూరేగింపు చేయడం. తీరా చెరువులు,నది దగ్గరకు వెళ్ళాక,క్రేన్లతో పెద్ద విగ్రహాలని కాళ్లతో తాకుతూ ఎలా పడితే అలా ధనాల్ మని నీళ్ళల్లోకి తోసేయడం. చిన్న విగ్రహాలైతే చేత్తో విసిరి పడేయడం. ఇక పూజ చేసిన పత్రి (అడ్డమైన ఆకులు) నీళ్ళల్లో వెయ్యకూడదని రూల్. ఒక పక్కకి పెడతారు.జనాలు తొక్కుతూనే తిరుగుతారు. ఇన్ని రోజులూ భక్తో,ముక్తో ,ఇంకేదో తెలియదు కానీ నిమజ్జనం జరిగే తీరు ఇదే! అంతా ఐ పోయాక హమ్మయ్య అని రిలాక్స్ అయ్యే జనం. పాపం కొందరు ప్రవచన కర్తలు మొత్తుకోని మొత్తుకోని, జనాల్లో మార్పు తేవాలని టీవీలలో,వాట్సాప్ ల్లో గొంతు పోయేలా చెప్పీ చెప్పీ,కాస్త మార్పు తెచ్చారు. ఓకేటికీ, ఓకేటికీ కాస్త తేడా కనబడి, (విని బాగు పడాలనుకొనేవారు) కొందరు మట్టి విగ్రహాలను వాడారు. ఒక పక్క ప్రభుత్వాలూ చెబుతూనే వున్నా,పిచ్చి ముదిరి ఉన్నవాళ్లు మారలేక పాత దారిలోనే పోతున్నారు. ఇంకా మార్పు రావాలి మరి!!

# తాగునీటి సమస్య నివారణకు 5 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే

**జూలురుపాడు,సెప్టెంబర్ 07 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని వినోబానగర్ గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో ప్రజల తాగునీటి సమస్యను తీర్చేందుకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఐదు లక్షల నిధులను మంజూరు చేశారు. ఆ నిధులతో ఆదివారం బోరుబావి నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. నీటి సరఫరా కోసం పైప్ లైను నిర్మాణం చేయాల్సి ఉంది.సమస్య గురించి విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌడం నరసింహారావు, బోడా నాగరాజు,సిరికొండ నరసింహారావు, గంగావత్ లక్ష్మణ్,గుగులోతు నర్సింహారావు, పంచాయతీ గుమస్తా నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## చంద్రగ్రహణం సందర్భంగా రామాలయం మూసివేత








**భద్రాచలం ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసి వేయడం జరిగింది. ఏడో తారీఖు మధ్యాహ్నం 1:00 నుండి ఆలయం మూసి వేయడం జరుగుతుందని. మరల 8వ తారీకు తెల్లవారుజామున 3 గంటలకు యధావిధిగా ఆలయపు తలుపులు తెరుస్తారని భక్తులు గమనించాలని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

## నేడు ప్రజావాణి రద్దు: కలెక్టర్




**కొత్తగూడెం సెప్టెంబర్ 7 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో అత్యధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున కొత్తగూడెం డివిజన్ భూ సమస్యలకు సంబంధించి కొత్తగూడెం ఆర్డీఓ ఆఫీస్ లో భద్రాచలం డివిజన్ భూ సమస్యలు భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీసులో ప్రజలు తమ దరఖాస్తులు అందజేయాలని, వేరే ఇతర సమస్యలపై దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్ వర్డ్ సెక్షన్లో అందజేసి రసీదు పొందువచ్చని, వారు సంబంధిత అధికారులకు పంపిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సోమవారం జిల్లా కార్యాలయంలో ప్రజావాణి ఉండదని అని తెలిపారు.

## నేడు స్థానిక ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం



**కారేపల్లి, నవభూమి , సెప్టెంబర్7:** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి సోమవారం రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధిలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పీ.శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి మండలంలోని (16) ఎంపీటీసీ స్థానాల కు సంబంధించి అన్ని గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డులపై డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించటం జరిగిందని తెలిపారు. దీనిపై రాజయకీయ పార్టీలు, ప్రజాప్రతినిధుల సమావేశంలో చర్చించటం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా పై అభ్యంతరాలు స్వీకరించటం జరుగుందన్నారు. తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా 10వ తేదిన ప్రకటించుట జరుగుతుందని తెలిపారు

## పీటర్, ప్రమీల దంపతులు క్రైస్తవ కుటుంబాలకు ఆదర్శం

- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
- ప్రమీల అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించిన సాబీర్





**కొత్తగూడెం సెప్టెంబర్ 7 నవభూమి ప్రతినిధి:** సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు , ప్రజల మధ్య సోదరభావాన్ని నింపేందుకు యేసుక్రీస్తు బోధనలను ప్రచారం చేస్తూ తమవంతు కృషిని కొనసాగించిన దివంగతులు కోరి జాన్ ఫీటర్, జయ ప్రమీలాలు క్రైస్తవ కుటుంబాలకు ఆదర్శమని, నేటితరం వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామవరం ఏరియా వన్నందాస్ గడ్డకు చెందిన చర్చి కమిటీ మాజీ నాయకుడు, జాన్ పీటర్ సతీమణి, చర్చి స్త్రీలమైత్రం సంఘం నాయకురాలు జయ ప్రమీల (60) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. మృతదేహాన్ని సందర్శించిన అయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతమయాత్రలో 'కాఫిన్'ను మోసి వారి కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యాన్ని చాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కమ్యూనిస్టుని ఫీటర్ కుటుంబం ఆదరించేవారని, ప్రజా ఉద్యమాలను ప్రోత్సహించేవారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, గుత్తుల శ్రీనివాస్, ఎస్ వి రామారావు, తొగరు నరేంద్ర కుమార్, ఆది మల్లయ్య, కదారి మల్లేష్ తదితరులు వున్నారు.

## ప్రజాసమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేయాలి

- 8న జరిగే కలెక్టర్ కార్యాలయం ధర్నాకు తరలిరావాలి
- 9న కొత్తగూడెం క్లబ్బులో సిపిఐ మాజీ జాతీయ నేత సురవరం సంస్మరణ సభ
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**కొత్తగూడెం సెప్టెంబర్ 7 నవభూమి ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారానికి కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని, అవసరమైతే ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో ఆదివారం జరిగిన సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల సమితి సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హరి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిస్కారంకోసం స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నిరంతరం కృషి చేస్తున్నారని, మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, పోడు భూముల సమస్య, ఫారెస్టు అధికారుల దాడులు తదితర డిమాండ్ల పరిస్కారంకోసం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జరగనున్న కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పార్టీలకతీతంగా జిల్లా నలుమూలల నుంచి వ్యవసాయ కార్మికులు, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. 9న కొత్తగూడెం క్లబ్బులో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్మరణ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో మండల నాయకులు దీటి లక్ష్మి పతి, కె రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, నూనావత్ గోవిందు, కంటెం శ్రీనివాసరావు, శాపావత్ రవి, కళ్లెం పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు

## భట్టి విక్రమార్క మండల పర్యటనను విజయవంతం చేయాలి: సుధాకర్ రెడ్డి



**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 7:** మండలంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈనెల తొమ్మిదో తేదీ మంగళ వారం ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఈ కార్య క్రమంలో పాల్గొనివిజయవంతం చేయా లని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.భట్టి విక్రమార్కచొరవతో 4 కోట్లరూపాయలతో మంజూరైన ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్ల శంకు స్థాపన కార్యక్రమం షెడ్యూల్ ను ఆయన ఆదివారం తెలియజేశారు.9వ తేదీ మంగళవారం ఉదయం10:30 గంటలకు ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రోడ్లుకు శంకుస్థాపన,11గంటలకు పెద్ద గోపవరం గ్రామంలో 85 లక్షలవ్యయము తో నిర్మించనున్న రోడ్లకు శంకుస్థాపన,12 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రం నూతన భవనంనకు శంకుస్థాపన కార్యక్రమం11:30 గంటలకు బుచ్చిరెడ్డిపాలెంగ్రామంలో 40 లక్షలతో నిర్మించే రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమం, మధ్యాహ్నం 12:00 గంటలకు బనిగండ్ల పాడు గ్రామంలో 1.75 లక్షల వ్యయంతో నిర్మించనున్నరోడ్లకు శంకుస్థాపన కార్యక్రమం, మధ్యాహ్నం12:30 గంటల నుండి 1:30 గంటల మధ్య విరామం ఉంటుంద న్నారు.మధ్యాహ్నం 2:00 గంటలకు అయ్యవారిగూడెం గ్రామంలో 55 లక్షలతో నిర్మించేరోడ్లకు శంకుస్థాపన కార్యక్రమం, మధ్యాహ్నం 2:30 గంటలకు భీమవరం విద్యానగర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతోనిర్మించనున్న గ్రామపంచాయ తీ నూతన భవనమునకు శంకుస్థాపన కార్యక్రమాలు జరుగుతాయని కావున మండలకాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,క్లస్టర్ ఇంచార్జ్ లు,వివిధ అనుబంధ సంఘ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని భట్టి విక్రమార్క మండల పర్యటనను విజయవంతం చేయాలని సుధాకర్ రెడ్డి కోరారు.

# పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్ సెప్టెంబర్ 7 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పౌర్ణమి సందర్భంగా చండీ హెూమం నిర్వహించారు. ఆదివారం చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయం ఉదయం 12 గంటల నుండి మహా నివేదిన అనంతరం దేవాలయం మూసివేయనున్నారు. పునర్దర్శనం సోమవారం ఉదయం 9 గంటలకు భక్తులు దర్శించుకొనున్నారు. దసరా ఉత్సవముల సందర్భంగా ధర్మకర్తలు సమావేశం నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, దేవస్థాన ధర్మకర్తలు, సందు పట్ల రమ్య,పెండ్లి రామిరెడ్డి,చెవుగాని పాపారావు, భూక్యగిరి ప్రసాద్, అడుసుమిల్లి సాయిబాబు, చెరుకూరి శేఖర్ బాబు, భక్తుల అవసరాల ఏర్పాట్లు క్యూ లైన్స్ ఉచిత పులిహెూర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన సిబ్బంది, పర్యవేక్షించారు.









# పామాయిల్ ఫ్యాక్టరీ బ్రేక్ డౌన్‌పై మంత్రి తుమ్మల ఆరా





**(1వ పేజీ తరువాయి)** తెలంగాణ రాష్ట్రం లోని 31 జిల్లాల్లో ఇరవై లక్షల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు కు అనుకూలమైన వాతావరణం ఉందని తెలిపారు.ఒక్కో ఉమ్మడి జిల్లాకు లక్ష ఎకరాలు చొప్పున పది లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు టార్గెట్ పెట్టుకున్నట్టు తుమ్మల తెలిపారు.సిద్దిపేట లో కొత్తగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీని త్వరలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకుంటామని మంత్రి తెలిపారు.పామాయిల్ గెలలు టన్ను పాతిక వేలు రూపాయలు ఉండేలా ప్రోత్సహించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కి స్వయంగా కలిసి వివరించిన్నట్టు తెలిపారు. ఆత్మ గౌరవంతో ఆరోగ్యంగా ఉండేది ఒక్క వ్యవసాయ రంగమేనని అన్నారు.రైతులకు మంచి భవిష్యత్ ఉండబోతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు లో తెలంగాణ రాష్ట్రం భారత దేశానికి హబ్ గా మారనుంది అని తెలిపారు.అంతర పంటలు రైతులకు అదనపు ఆదాయం తెచ్చి పెడుతుందన్నారు. ఆయిల్ ఫెడ్ తో పాటు ప్రైవేట్ రంగంలో పామాయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీ లు ఏర్పాటు తో ఆయిల్ ఫామ్ రైతులకు దీర్ఘకాలిక మేలు జరుగుతుందని తెలిపారు.

# యథేచ్ఛగా చిట్‌ఫండ్స్ మోసాలు

**కరీంనగర్ సెప్టెంబర్ 7 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో చిట్‌ఫండ్స్ అక్రమాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జీరో చిట్స్ దందాను అరికట్టి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన చిట్ రిజిస్ట్రార్ శాఖ పట్టించుకోకపోవడంతో చిట్ సభ్యులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్య, మద్యతరగతికి చెందినవారు నెలనెలా కొంత మొత్తాన్ని పొదుపు చేసి చిట్స్ వేస్తుంటారు. అవసరాలకు ఉపయోగపడతాయని ఆశించి చిట్స్‌లో చేరిన సభ్యులకు ు డబ్బులు సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సందర్భాల్లో ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధికవడ్డీకి అప్పుగా డబ్బులు తీసుకుని చెల్లించలేక ఉన్న ఆస్తులను అమ్ముకుంటున్నారు. ఫలానా చిట్‌ఫండ్స్‌లో మోసం జరిగిందని, తనకు రావాల్సి డబ్బులు సకాలంలో చెల్లించడం లేదని ఎవరైనా చిట్ రిజిస్ట్రార్ అధికారుల వద్దకు వెళితే కనీసం ఫిర్యాదు తీసుకోవడం లేదని, ఫిర్యాదు చేస్తే ఏమొస్తుంది? వారితో మాట్లాడిస్తా.. పరిష్కరించుకో అని ఉచిత సలహా ఇస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

**బోర్డు తిప్పేస్తున్న సంస్థలు**

కరీంనగర్‌లో గడిచిన ఐదేళ్లలో అభయమిత్ర, పదికిపైగా రిజిష్టర్డ్ చిట్‌ఫండ్స్ బోర్డు తిప్పేయడంతో సభ్యులు 10 నుంచి 20 కోట్ల వరకు నష్ట పోయారు. బాధితులు అప్పట్లో కరీంనగర్ చిట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. పైగా దీనిలో తాము చేసేది ఏమీ లేదని, చిట్‌ఫండ్స్‌కు సభ్యులకు మద్యవర్తిగా వ్యవహరించడం తప్ప ఏమీ చేయలేమని నిస్సిగ్గుగా చెప్పడం గమనార్హం. కొన్ని సంఘటనల్లో రిజిష్టర్డ్ చిట్స్ కానందున తాము చర్యలు తీసుకునే అవకాశం లేదని తప్పించుకుంటున్నారు. చిట్‌ఫండ్స్‌లో రిజిష్టర్డ్ చిట్స్ నడుస్తున్నాయా? జీరో చిట్స్ నడుస్తున్నాయా? అనేది అధికారులు పర్యవేక్షించి చిట్స్ సభ్యులకు నష్టం కలుగకుండా చూడాల్సిందిపోయి జీరో చిట్స్‌లో సభ్యులకు ఏ విధంగా న్యాయం చేస్తామని అనడం ఎంత వరకు సబబని బాధితులు ప్రశ్నిస్తున్నారు. చిట్స్ రిజిస్ట్రార్ అధికారులు పర్యవేక్షణ నిబద్ధతగా ఉంటే ఈ జీరో చిట్స్ అనేవి ఉండకుండా పోతాయి. దీంతో చిట్ సభ్యులు మోసాలకు గురికాకుండా ఉంటారు. కరీంనగర్‌లోని కొన్ని బోర్డు తిప్పేసిన చిట్‌ఫండ్స్‌కు సంబం?ధించిన చిట్ మార్టిగేజ్ ఆస్తులను రిలీజ్‌లో చాలా అక్రమాలు చోటు చేసుకున్నాయి. చిట్ గ్రూపులోని మొత్తం సభ్యులకు చిట్ డబ్బులు చెల్లించిన తరువాతనే ఆ గ్రూపు పేరిట ఉన్న నగదు రూపంలో ఉన్న డిపాజిట్ లేదా ఆస్తి మార్టిగేజ్‌ను తిరిగి చిట్‌ఫండ్స్‌కు చెల్లించాల్సి ఉంటుంది. గతంలో చిట్‌ఫండ్స్ నిర్వాహకులతో కుమ్మక్కైన అధికారులు చిట్ సభ్యులందరికి చిట్ డబ్బులు చెల్లించకుండానే మార్టిగేజ్‌ను రిలీజ్ చేశారు. చిట్‌ఫండ్స్ నిర్వాహకులతో కుమ్మక్కైన చిట్ రిజిస్ట్రార్ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతుండడంతో సభ్యులుగా చేరిన సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు బలి పశు వులవుతున్నారు. ఇక గ్రామాలు, పట్టణాల్లో రోజుకో చిట్టీల నిర్వాహకులు చేతులెత్తేసి ఐపీ (ఇన్‌సాల్‌వెన్సీ పిటిషన్)లు పెడుతుంటే అధికారులు బాధితులను పట్టించుకున్న పాపాన పోవడం లేదు.

**నిబంధనల ఉల్లంఘన**

చిట్‌ఫండ్స్, ఫైనాన్స్‌ల నిర్వహణ, లావాదేవీలను చట్ట బద్ధం చేయడానికి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ కార్యాలయం పని చేస్తుంటుంది. చిట్‌ఫండ్స్‌లో నిర్వహించే అన్ని చిట్స్‌ను చట్టబద్ధం చేయడానికి ప్రత్యేకంగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒక చిట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఉన్నారు. జిల్లాలోని అన్ని చిట్‌ఫండ్స్, ఫైనాన్స్‌లలో ఆర్థికలావాదేవీలు చట్టబంద్ధంగా జరిగే విధంగా ఈ చిట్స్ సబ్‌రిజిస్ట్రార్ బాధ్యత. రెగ్యులర్‌గా చిట్‌ఫండ్స్ లావాదేవీలను తనిఖీలు చేసి అక్రమాలు చోటు చేసుకుంటే ఆ సంస్థ రిజిస్ట్రేషన్ రద్దు చేయడమే కాకుండా సంస్థకు చెందిన ఆస్తులను సీజ్ చేసే, బాధితులకు చెల్లించే విధంగా న్యాయం అందించే అధికారం చిట్స్ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌కు, జిల్లా రిజిస్ట్రార్‌లకు ఉంటుంది. జిల్లాలో జరుగుతున్నది అందుకు విరుద్దంగా ఉంది. జిల్లా వ్యాప్తంగా వందకుపైగా చిట్‌ఫండ్స్ సంస్థలున్నాయి. ఈ చిట్‌ఫండ్స్‌లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి లావాదేవీలకు చట్టబద్ధత కల్పించే బాధ్యత చిట్స్ అసిస్టెంట్‌రిజిస్ట్రార్ అధికారులదే. కాని ఏనాడు జిల్లాలోని ఏ ఒక్క చిట్‌ఫండ్స్‌లకు తనిఖీల కోసం వెళ్లడం లేదు. చిట్‌ఫండ్స్ నిర్వాహకులే ప్రతి నెల వారి ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలతో కూడిన పత్రాలను రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ కార్యాయలం తీసుకువచ్చి తాము రిజిష్టర్ అయిన చిట్స్‌నే నడుపుతున్నామని మినిట్స్ సమర్పిస్తున్నారు. ఈ రికార్డులతోపాటే ప్రతినెలా క్రమం తప్పకుండా మామూళ్లు ముట్టజెబుతున్నారనే విమర్శలున్నాయి. అధికారికంగా నామమాత్రపు చిట్స్‌ను రిజిష్టర్డ్‌గా పేర్కొంటున్న ఈ చిట్‌ఫండ్ సంస్థలు అంతకు రెట్టింపు సంఖ్యలో జీరో చిట్స్‌ను నడుపుతున్నాయి.




ఈ విషయం చిట్స్ డబ్బులను సభ్యులకు చెల్లించే సమయంలో వచ్చిన తేడా సందర్భంలో బయటపడుతున్నాయి. అప్పుడు అధికారులే బాధ్యులను ఎదురు ప్రశ్నిస్తున్నారు. రిజిస్టర్డ్ చిట్ నిర్ధారించుకోకుండా ఎలా చిట్ సభ్యుడిగా చేరావు? అని ప్రశ్నిస్తూ బాధితులను ఫిర్యాదు చేయకుండా అడ్డుకుంటున్నారు.

**డబ్బులు చెల్లించకుండా వేధింపులు**

చిట్ వేలం పూర్తి చేసిన తరువాత 45 రోజుల్లో చిట్ డబ్బులు సభ్యుడికి చెల్లించాల్సి ఉంటుంది. ఇద్దరు ష్యూరిటీలు, ఐటీ రిటర్న్లు, ఇతర ధ్రువీకరణ పత్రాలు కావాలంటూ కాలయాపన చేస్తున్నారు. అవసరమైన అన్ని పత్రాలు, సంతకాలు తీసుకురావాలని చెప్పకుండా ఉద్దేశపూర్వకంగా ఒకటి తరువాత మరొకటి పత్రం కావాలంటూ నెలలు గడుపుతూ మూడు నెలల నుంచి నాలుగు నెలల వరకు చిట్ డబ్బులు చెల్లించడం లేదని పలువురు త చిట్ సభ్యులు వాపోతున్నారు. కరీంనగర్ చిట్ రిజిస్ట్రార్ పోస్టు ఏడాదికాలంగా ఖాళీగానే ఉంది. ఇన్‌చార్జితో వెళ్ళదీస్తున్నారు.

**కమిషనరేట్ పరిధిలో కేసులు**

2024లో ఏడాది కాలంలో చిట్‌ఫండ్స్ నిర్వాహకులు చిట్ సభ్యులకు చిట్ డబ్బులు చెల్లించకుండా మోసాలకు పాల్పడిన, వేధింపులకు గురి చేసిన ఘటనలపై కమిషనరేట్ వ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. 16 మంది నిందితులను అరెస్టు చేశారు. వందల మంది బాధితులు 2024లో అప్పటి పోలీస్ కమిషనర్‌ను ఆశ్రయించారు. దీంతో చిట్ డబ్బులు చెల్లించకుండా మోసాలకు పాల్పసడిన నిర్వాహకులపై పోలీసులు క్రిమినల్ కేసులను నమోదు చేయడంతో కొంతమంది చిట్‌ఫండ్స్ నిర్వాహకులు దారికి వచ్చి బాధితులతో రాజీ కుదుర్చుకుని వాయిదా పద్ధతిలో చెల్లించారు. ఒక చిట్‌ఫండ్స్‌కు చెందిన ఆస్తులను అటాచ్డ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.